# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా


## విశాఖలో ఎండిపోయిన ముడసర్లోవ రిజర్వాయర్ - కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న వైఎస్ఆర్సీపీ





**విశాఖ తూర్పు, సెప్టెంబర్ 20:** నగర ప్రజల దాహార్తిని తీర్చే కీలకమైన ముడసర్లోవ రిజర్వాయర్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వర్షాకాలంలోనే పూర్తిగా ఎండిపోవడంపై వైఎస్ఆర్సీపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఆదివారం తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో 12, 13వ వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్, మొల్లి హేమంత్, అల్లంపల్లి రాజబాబు తదితర సీనియర్ నాయకులు రిజర్వాయర్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

**ఈ సందర్భంగా మొల్లి అప్పారావు మాట్లాడుతూ:**

వర్షాకాలం నడుస్తున్నా రిజర్వాయర్ ఎండిపోవడం దారుణం. ఈ రిజర్వాయర్ ద్వారా ఆరిలోవ పరిసర ప్రాంతాల తాగునీటి అవసరాలు తీరుతాయి.ఎల్ నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా ప్రభుత్వం ఎటువంటి ముందస్తు ప్రణాళిక లేకుండా ప్రజలకు కనీసం తాగునీరు కూడా ఇవ్వలేని పరిస్థితికి తెచ్చింది.-సింహాచలం కొండలపై డేటా సెంటర్ పేరుతో జరుగుతున్న విచ్చలవిడి తవ్వకాల వల్ల కొండపై నుంచి రిజర్వాయర్ కు వచ్చే సహజ జలదారులు పూర్తిగా మూసుకుపోతు న్నాయి. అందుకే నీరు చేరడం లేదు.అప్పన్న కొండకు పరదాలు కట్టి మరీ తవ్వేస్తున్నారు. పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపకపోవడమే దీనికి కారణం" అని ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి తవ్వకాలు ఆపి, రిజర్వాయర్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతానికి ట్యాంకర్ల ద్వారా అయినా నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వానపల్లి ఈశ్వరరావు, ప్రసంగి వాసు, కన్నేటి సుబ్బారెడ్డి, సత్తి మందారెడ్డి, బేత దుర్గారావు, శ్రీను, బాబురావు, కనకరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఘనంగా శ్రీ మహాగణపతి మహా అన్న సమారాధన



**స్వామివారి సేవలో పాల్గొన్న వెలగపూడి ప్రతాపరుద్ర,**

**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 20:** 11వ వార్డు పరిధిలో శ్రీ మహాగణపతి మహోత్సవాల సందర్భంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.శ్రీహరి నగర్, కైలాస్ నగర్, ప్రియదర్శిని కాలనీ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద, బాలాజీ నగర్ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలగపూడి ప్రతాప్ రుద్ర,11వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు, మూది అప్పారావు, నాయుడు,కొల్లి ఎర్రాజీరావు పాల్గొన్నారు.ముందుగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కమిటీ ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ప్రారంభించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సిరిసంపదలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

## పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌కు క్యూఆర్ కోడ్ విధానం

**జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 20** :ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అమలు చేస్తున్న పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర వ్యవస్థ లో క్యూఆర్ కోడ్ విధానాన్ని అందు బాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాల యంతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను ప్రజలు తమ మొబైల్ ఫోన్లతో స్కాన్ చేసి, పీజీఆర్ఎస్ ద్వారా తమ అర్జీ పరిష్కారంపై నేరుగా ఫీడ్‌బ్యాక్ నమోదు చేయవచ్చని తెలిపారు.ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ఉన్నతాధికారులు సమీక్షించి, అర్జీల పరిష్కారం నాణ్యతను పరిశీలిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు.ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని, త మ అర్జీల పరిష్కారంపై అభిప్రాయాలను నమో దు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.




## అరకు -గుంటసీమ బస్ సర్వీసు కుసబంగి కొరకు పొడిగింపు.



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**

**అరకులోయ పెన్ పవర్ సెప్టెంబర్ 20**: పాడేరు డిపో నుండి కుజబంగి వరకు పొడిగించిన నూతన బస్సు సర్వీస్ ను ప్రారంబించునున్నారు. ఈ నూతన బస్సు సర్వీస్ వల్ల ప్రయాణికులు, ఉద్యోగులు, వ్యాపారాస్తులు,విద్యార్థుల విజ్ఞప్తి మేరకు, పాడేరు డిపో నుండి అరకు--గుంటసీమ వరకు ఇప్పటివరకు నడుస్తున్న బస్సు సర్వీసును "కుజబంగి" వరకు పొడిగిస్తూ నూతన బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగితుంది.ఈ నూతన బస్సు సర్వీసును ఈ నెల 21.09.2026 న కుజబంగి వద్ద సియ్యారి దొన్ను దొర, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ఛైర్మన్, విజయనగరం జోన్-1 వారు, అలాగే కిడారి శ్రావణ్ కుమార్ (జి.సి.సి. ఛైర్మన్)ల ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పాడేరు డిపో మేనేజర్ శ్రీ ఎన్. శ్యామ్ సుందర్ నాయుడు , డి.వి. శ్రీనివాస్ ఆఫీస్ సూపరింటెండెంట్, ఇతర సెక్షన్ ఇన్-ఛార్జీలు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం అధికారులు, నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో సెక్రటరీ ఎస్ ఆర్. బాబు ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటరీ ఎస్ పి రావు , ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.ఈ సదవకాశన్ని చుట్టుప్రక్కల ప్రాంత ప్రయాణికులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులు ఈ నూతన బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకొని, పాడేరు డిపో ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడగలరని కోరడమైనది.జిల్లా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్,ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., పాడేరు డిపో వారి ఒక ప్రకటన ద్వారా వీజ్ఞప్తి చేశారు.

## దారకొండలో పెరుగుతున్న అపరిశుభ్రత



**పేరుకుపోతున్న వ్యర్థాలు.. దోమల బెడద**

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం దారకొండ గ్రామంలో రోజురోజుకూ చెత్త, వ్యర్థాలు పేరుకుపోతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త పేరుకుపోవడంతో డ్రైనేజీలు పూడుకుపోయి పలు ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉంటోందని తెలిపారు.నీటి నిల్వలు, పేరుకుపోయిన చెత్త కారణంగా దోమలు, ఇతర కీటకాలు పెరిగి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. అపరిశుభ్ర వాతావరణం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు దారకొండ గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు డ్రైనేజీలను శుభ్రం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# పాత పట్టాలకే కొత్త ప్రచారం కేకే రాజు

**విశాఖ, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో కూటమి ప్రభుత్వం రాజకీయ ప్రచారం నిర్వహిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆరోపించారు. విశాఖపట్నంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభు త్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు హక్కులు కల్పించేందుకు పలు జీవోలు జారీ చేశారని కేకే రాజు తెలిపారు. జీవో 463, జీవో 225, జీవో 60ల ద్వారా 100 గజాల లోపు నివాసాలకు ఉచితంగా, 101 నుంచి 200 గజాల వరకు రా యితీతో హక్కులు కల్పించామని చెప్పారు. విశాఖ, గాజువాక ప్రాంతాల కోసం జీవో 71, జీ వో 301లను కూడా తీసుకొచ్చినట్లు పేర్కొన్నా రు.జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఓటీఎస్) ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 45 లక్షల మందికి రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని, దీనివల్ల పేదలకు సుమారు రూ.16 వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం కలిగిందని కేకే రాజు పేర్కొన్నారు. గతంలో మంజూరైన పట్టాలను, హక్కులను ప్ర స్తుత ప్రభుత్వం తమ ఘనతగా ప్రచారం చేసు కుంటోందని విమర్శించారు.




**పట్టాల కోసం ముడుపులు అడిగారంటూ ఆరోపణ**

కన్వేయెన్స్ డీడ్ల కోసం టీడీపీ కూటమికి చెందిన ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు 20 శాతం వరకు ముడుపులు డిమాండ్ చేశారని కేకే రాజు ఆరోపించారు. లంచాలు చెల్లించిన వారికే పట్టా లు కేటాయించారన్న ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఇటీవల చంద్రబాబు చేతుల మీదుగా పంపిణీ చేసిన కన్వేయెన్స్ డీడ్లలో పలువురు లబ్ధిదారు లు గతంలోనే ప్రభుత్వానికి రుసుములు చెల్లిం చినవారేనని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని విమర్శిం చారు.

**బీచ్ రోడ్డులో కార్యక్రమంపై విమర్శలు**

విశాఖ బీచ్ రోడ్డులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమం పైనా కేకే రాజు విమర్శలు చేశారు. ముందస్తు ఏర్పాట్లు చేసి, కెమెరాల సమక్షంలో చెత్తను సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించారని ఆరో పించారు. నగరంలోని పారిశుధ్య సమస్యలను పరిష్కరించకుండా ప్రచార కార్యక్రమాలకు ప్రా ధాన్యం ఇస్తున్నారని విమర్శించారు.నగరంలో తాగునీటి సమస్య, పారిశుధ్య లోపాలు తీవ్రం గా ఉన్నాయని, వాటిపై ప్రభుత్వం దృష్టి సారిం చాలని ఆయన కోరారు.

**కాలనీల్లో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి**

విశాఖ నగరంలోని కాలనీల్లో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించా లని కేకే రాజు డిమాండ్ చేశారు. ప్రజల సమ స్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత గా స్పందించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ ప్రచా రం చేయడం కంటే నగరంలోని మౌలిక వసతు లు, తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడాకులలో "వైస్ ఎంపీపీ" చే వైభవంగా "వినాయక నిమజ్జన" వేడుకలు.

వినాయక వేలం పాటలో "లడ్డు "దక్కిశీచు కున్న వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ.



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 20:** కొయ్యూరు మండలం అడాకుల గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి వినాయకునికి దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఇక్కడ భారీ అన్నసమారాధన జరిపారు. ఆలయం వద్ద వినాయక చవితి వేడుకలు ఆఖరి రోజు పురస్కరించుకుని ఇక్కడ లడ్డు వేలం పాట నిర్వహించారు .ఈ పాట లో గ్రామ పెద్దలు మరియు మండల వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ వేలం పాటలో లడ్డూ ను రూ 11 వేల 500 రూపాయలకు దక్కించుకుని గ్రామస్తుల హర్షధ్వనుల మధ్య మన్నన్నలు పొందరు. అనంతరం వినాయక నిమజ్జన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.

**సింగవరంలో వినాయక నిమజ్జన ఊరేగింపు :**

సింగవరంలో శ్రీకృష్ణ కమిటీ అలాగే యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ నిర్వహించి భారీ ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగవరం గ్రామ ప్రజలందరూ పాల్గొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

## దారకొండలో బీజేపీలో చేరికలు



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 20:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం దారకొండ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీలోకి 50 మందికి పైగా చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు.పార్టీ నిర్మాణం, బలోపేతం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని మఠం శాంతకుమారి పేర్కొన్నారు. అనంతరం గూడెంకొత్తవీధి మండలం సీలేరులో మండల అధ్యక్షుడు కాకురి శేఖర్ ఆధ్వర్యంలో 'మన ఊరు--మన జెండా' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీలేరులో బహిరంగ సభ జరిగింది.ఈ కార్యక్రమానికి విశాఖ డెయిరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మఠం శాంతకుమారి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ఆమె ప్రస్తావించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీ వైపు వస్తున్నారని ఆమె తెలిపారు. గిరిజన ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, విశాఖ డెయిరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి, పార్టీ నాయకులు మారిబాబు, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి...!




కొయ్యూరు సీఐ బి "శ్రీనివాసరావు", ఎస్సై కిషోర్ వర్మ "

**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 20 :** సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. ఆదివారం కొయ్యూరు వారపు సంతలో మారుమూల గ్రామాల నుండి తరలివచ్చిన గిరిజనులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్ల వలలో అధిక మంది చిక్కుకొని ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. కావున ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు పట్ల అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇతరులు ఎవరికి కూడా వ్యక్తిగత వివరాలు బ్యాంకు ఓటీపీలు వంటివి తెలపకూడదని అన్నారు. అలాగే వాహనదారులు కూడా ప్రతి ఒక్కరు వాహనాలు యొక్క అన్ని రికార్డులతో ప్రయాణించాలని ముఖ్యంగా హెల్మెట్ ధరించి మాత్రమే ప్రయాణాలు కొనసాగించాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు.

## కన్నుల పండుగగా వినాయకుని నిమజ్జనం

- భారీగా పలికిన వినాయకుని లడ్డు ధర 15 వేలకి సొంతం చేసుకున్న కొఠారి సింహాచలం కిముడు సింహాచలం



**జి.మాడుగుల. పెన్ పవర్ సెప్టెంబర్ (20)** జి.మాడుగుల మండలంలో ఉరుము గ్రామంలో అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిమాడుగుల మండల కేంద్రంలో గల ఉరుము గ్రామం . వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు విగ్రహం వద్ద వినాయకుని లడ్డు పాట కార్యక్రమంలో . కొటారి సింహాచలం కిముడు సింహాచలం 15000 కి లడ్డు పాట పాడి వారి సొంతం చేసుకున్నారు.అలాగే అంగరంగ వైభవంగా దింసా నుత్యాలు కోలాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అణుపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీముడు రాంబాబు. కొఠారి కళ్యాణం. పోతురాజు. ఉల్లి వెంకటరావు. సెగ్గె లక్ష్మణ్. నాగరాజు. సింహాచలం. రాంజీ. భారీ ఎత్తున మండల వాసులు గ్రామస్తులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం.. పవన్ గౌరవాన్ని నిలబెడతాం!

- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం
- డాక్టర్ వంపూరు గంగులయ్య




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,సెప్టెంబర్ 20:**జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనులకు ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుంటామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అరకు పార్లమెంట్ పరిధిలో పార్టీ బలాన్ని పెంచుకునేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్, పాడేరు--అరకు పార్లమెంట్ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య తెలిపారు.విశాఖపట్నంలో శనివారం జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు లభించిన గౌరవానికి పవన్ కళ్యాణ్ కారణమని, తనకు ఈ అవకాశం కల్పించిన ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని గంగులయ్య పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధి, రహదారి అనుసంధానంపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన తెలిపారు. 'అడవితల్లి బాట' కార్యక్రమం కింద గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు పెద్దఎత్తున పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,000 కిలోమీటర్లకు పైగా రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందినట్లు ప్రభుత్వ ప్రకటనలు, వార్తా నివేదికలు వెల్లడిస్తున్నాయి.గిరిజన సమస్యల పరిష్కారంపై మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అవగాహన ఉందని గంగులయ్య పేర్కొన్నారు. గతంలో గిరిజన ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అరకు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీకి కేటాయించే స్థానాల్లో గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# వచ్చే నెల 25న శ్రీ విజయ బేతాళ స్వామి వాహన ఉత్సవం



**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 20:**వచ్చే నెల 25న శ్రీ విజయ బేతాళ స్వామి వారి వాహన ఉత్సవ సమావేశం ఆదివారం జరిగింది.ప్రతీ ఏటా విజయదశమి సందర్భంగా అంబాజీపేట, మాచవరం శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 25న శ్రీ విజయ బేతాళ స్వామి వారి వాహన ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షులు దొమ్మేటి వెంకట రామారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం సత్య అర్జున మోహనరావు. సంఘ సభ్యులు తెలిపారు. అంబాజీపేట సంఘ కళ్యాణ మండపం భవనంలో 13 పాలాల సంఘ సమావేశం కార్యదర్శి మట్టపర్తి రాము అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో వచ్చే నెల1న బేతాళ స్వామి వారి ఆలయం పందిరి రాట ముహూర్తం చేయనున్నామన్నారు. 11న స్వామివారి కళశ స్థాపన జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు మాచవరం రామ్ ఘాట్ కౌశిక నుండి శ్రీ విజయభేతక స్వామి కలశను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకునిన స్థానిక పెద్ద వీధిలో ఉన్న బేతాళ స్వామి ఆలయం వద్ద స్థాపన చేస్తామన్నారు. కలశ స్థాపనకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాక్షుడు దొమ్మేటి శ్యామ్, గౌరవ అధ్యక్షులు బొంతు పెదబాబు, జాయింట్ సెక్రటరీ మట్టపర్తి సత్యనారాయణ, విత్తనాల ఇంద్రశేఖర్, దొమ్మేటి సత్యమోహన్, మట్టపర్తి సోమేశ్వరరావు, దొమ్మేటి సాయికృష్ణ, దంగేటి చిన్నబ్బులు, 13పాలాలకు చెందిన వాహన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ద్రాక్షారామం మార్కెట్ అగ్నిప్రమాద బాధితులకు రూ.21.50 లక్షల పరిహారం

**రామచంద్రపురం, పెన్ పవర్,సెప్టెంబర్ 20:** ద్రాక్షారామం కూరగాయల మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో షాపులు కోల్పోయిన 41 మంది వ్యాపారులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రూ.21.50 లక్షల పరిహారం అందజేశారు. ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున నగదు సాయం అందించారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సహకారంతో పాటు కాలిపోయిన షాపుల స్థానంలో నూతన షాపుల నిర్మాణం చేపట్టి, విద్యుత్, షెడ్లు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కష్టకాలంలో బాధితులకు అండగా నిలవడం తన బాధ్యత అన్నారు. మార్కెట్‌లో అత్యవసర వాహనాలు రాకపోకలు సాగించేలా రోడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రూ.80 లక్షల గ్రాంట్ మంజూరు చేయడం అభినందనీయమన్నారు. అలాగే ఇటీవల మృతి చెందిన వ్యాపారి సిరిగినీడి శ్రీనివాస్ కుటుంబానికి మార్కెట్ నిధుల నుంచి రూ.లక్ష, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరఫున రూ.50 వేలతో మొత్తం రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించారు.కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, డీఎస్పీ ఎం.శేషు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, దాతలు, వ్యాపారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



